ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

కంఠేశ్వర్, జనవరి 19 : జిల్లా సంక్షేమ అధికారి, మహిళ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సాధికారత కార్యాలయంలో జాతీయ బాలికల దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిణి షేక్ రసూల్ బీ మాట్లాడుతూ.. ఈనెల 24వ తేదీ వరకు బాలల రక్షణ, బాలికల్లో నైపుణ్య అభివృద్ధిపై గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు, బాల్య వివాహల నిర్మూలనకు సమావేశాలు తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. 24వ తేదీన జిల్లాస్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేస్తామని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఖిలీల్‌వాడి, జనవరి 19 : నగరంలోని పలు ప్రాంతాల్లో నేడు (శనివారం) విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని అధికారులు చంద్రశేఖర్, తోట రాజశేఖర్, వీరేశం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పవర్‌హౌస్, తిలక్‌గార్డెన్, వినాయక్‌నగర్, బోర్గాం, దుబ్బ, న్యూకలెక్టరేట్, ముబారక్‌నగర్, సుభాష్‌నగర్, అర్సపల్లి, మిర్చి కాంపౌండ్, న్యూహౌసింగ్ బోర్డు, గూపన్‌పల్లి, ముబారక్‌నగర్ ఉపకేంద్రాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వివరించారు.

స్వగ్రామానికి చేరిన మృతదేహం

ధర్పల్లి (డిచ్‌పల్లి), జనవరి 19 : డిచ్‌పల్లి మండలం దూస్‌గాం గ్రామానికి చెందిన సురుకుట్ల ప్రవీణ్‌కుమార్ (35) సౌదీ అరేబియాలో ఎలక్ట్రీషియన్ పనిచేస్తూ ఈ నెల 2న ప్రమాదవశాత్తు మృతిచెందాడు. మృతదేహం శుక్రవారం ఇంటికి చేరుకోగా.. కుటుంబసభ్యులు, బంధువులు అంత్యక్రియలు నిర్వహించారు. మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చేందుకు కృషిచేసిన ఎన్ఆర్ఐ ఫారూఖ్‌తోపాటు బృందానికి బాధిత కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది. మృతుడికి భార్య సమత, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

ఇందల్వాయిలో 'ఆపరేషన్ స్మైల్'

ధర్పల్లి (ఇందల్వాయి), జనవరి 19 : ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా అధికారులు శుక్రవారం ఇందల్వాయిలో శుక్రవారం పర్యటించారు. 18 ఏండ్లలోపు తప్పిపోయిన, వదిలివేయబడిన కార్మికులు ఉంటే తమకు సమాచారం అందించాలని కోరారు. బలవంతంగా భిక్షాటన, పనులు చేయించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఇన్‌చార్జి ఎస్సై స్రవంతి హెచ్చరించారు. కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్ ప్రభుదాస్, హెల్త్ డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ శంకర్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ బాబూరావు, కానిస్టేబుళ్లు నాగరాజు, హరితారాణి తదితరులు పాల్గొన్నారు.

ఒకరికి 4 రోజుల జైలు శిక్ష

వినాయక్‌నగర్, జనవరి 19 : మద్యం తాగి వాహనం నడిపిన ఒకరికి నాలుగు రోజుల జైలుశిక్ష విధిస్తూ నిజామాబాద్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ సయ్యద్ ఖదీర్ శుక్రవారం తీర్పు చెప్పారు. జిల్లాకేంద్రంలో ట్రాఫిక్, ఆర్మూర్ పోలీసులు ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 6 కేసులు నమోదు కాగా.. రూ.5,700 జరిమానా విధించారు. ఆర్మూర్ మండలం మామిడిపల్లికి చెందిన మల్యాల గంగారెడ్డికి నాలుగు రోజుల జైలుశిక్ష విధించినట్లు ట్రాఫిక్ ఏసీపీ నారాయణ వెల్లడించారు.

నేడు, రేపు ఓటరు నమోదు కార్యక్రమం

బాల్కొండ/ముప్కాల్ , జనవరి 19: ఓటరు నమోదు చేయించాలని తహసీల్దార్ శ్రీధర్ అన్నారు. బాల్కొండ మండల కేంద్రంలో మండల స్థాయి బూత్ లెవల్ అధికారులతో శుక్రవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈనెల 20, 21తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం సందర్భంగా బూత్‌లలో ఉదయం 10 గంటల నుంచి ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. 2024 జనవరి 1 వరకు 18 ఏండ్లు నిండి, ఓటు హక్కు లేని వారు ఈ రెండు రోజుల్లో ఫారం 6 ద్వారా పేరు నమోదు చేసుకునేలా చూడాలని సూచించారు.

బీఎల్‌వోలు అందుబాటులో ఉండాలి

ముప్కాల్ మండలంలో శనివారం, ఆదివారం ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ పి.శ్రీకాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బూత్ లెవల్ అధికారులు పోలింగ్ బూత్‌లో అందుబాటులో ఉండాలని సూచించారు.

పసుపు, ఎర్ర జొన్నలకు మద్దతు ధర చెల్లించాలి

ఆర్మూర్‌టౌన్, జనవరి19: పసుపు క్వింటాలుకు రూ.15 వేలు, ఎర్ర జొన్నలు క్వింటాలుకు రూ.4500 చొప్పున మద్దతు ధరతో రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఏఐపీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ప్రభాకర్ డిమాండ్ చేశారు. పట్టణంలోని సీపీఐఎంఎల్ ప్రజాపంథా ఆర్మూర్ డివిజన్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతులు పండించిన అన్ని రకాల పంటలను కొనుగోలు చేస్తామని, పంటలకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిందని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు సారా సురేశ్, నాయకులు పాల్గొన్నారు.



బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న నాయకులు

ఆహ్వాన పత్రిక అందజేత

వేల్పూర్, జనవరి 19: 22న అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠాపన సందర్భంగా మండల కేంద్రంలో నిర్వహించనున్న శోభాయాత్రకు హాజరు కావాలని కోరుతూ అయోధ్య రామదండు కమిటీ సభ్యులు శుక్రవారం హైదరాబాద్‌లో బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు. శ్రీరాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠాపన సందర్భంగా మండల కేంద్రంలో సోమవారం అన్నదాన కార్యక్రమం, సాయంత్రం శోభాయాత్ర నిర్వహిస్తామని ఎమ్మెల్యేకు తెలిపారు. శోభయాత్రకు హాజరవుతానని ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే తెలిపారు. రామదండు కమిటీ సభ్యులు, ఎంపీటీసీ మహేశ్, వెంకటేశ్‌గౌడ్, మహేందర్‌గౌడ్, హరీశ్, జాప్త మహేశ్, రమేశ్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

ధర్పల్లి (డిచ్‌పల్లి), జనవరి 19 : ధర్పల్లి మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి శుక్రవారం భూమిపూజ చేశారు. ఇందల్వాయి, ధర్పల్లి మండలంలోని పలు హైలెవల్ బ్రిడ్జిల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. కాజ్‌వేగా ఉన్న రహదారులను తొలగించి, నూతనంగా రహదారులు నిర్మిస్తామని, హైలెవల్ బ్రిడ్జిలు అవసరమున్న చోట తప్పకుండా కొత్తగా బ్రిడ్జిలను నిర్మిస్తామని అన్నారు. డిచ్‌పల్లి మండలంలోని నడ్పల్లి గ్రామ సమీపంలో నిజామాబాద్-హైదరాబాద్ ఆర్‌అండ్‌బీ రహదారిపై రూ.2 కోట్లతో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిధులను మంజూరు చేసిందని తెలిపారు. వెంగళ్ పాడ్-తిర్మన్‌పల్లి గ్రామాల సరిహద్దులో ఉన్న మొరగు వాగు ఇందల్వాయి-ధర్పల్లి ఆర్‌అండ్‌బీ రహదారిపై హైలెవల్ బ్రిడ్జికి రూ.5 కోట్లు, ఎల్లారెడ్డిపల్లి-లింగాపూర్ వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.7 కోట్లు మంజూరయ్యాయని, ఈ పనులకు శంకుస్థాపన చేపట్టామని తెలిపారు. వానకాలం కన్నా ముందే పనులను పూర్తిచేస్తామని చెప్పారు. ఈ పనులకు గత ప్రభుత్వ హయాంలోనే శంకుస్థాపనలు చేసినట్లు చర్చించుకుంటున్నారని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అగ్రిమెంట్లు పూర్తయినట్లు స్పష్టంచేశారు. ధర్పల్లి మండలంలోని వాడి గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్, మోత్కురి నవీన్‌గౌడ్, మాజీ ఎంపీపీ, ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇమ్మడి గోపి పాల్గొన్నారు.

అవే పనులకు మళ్లీ శంకుస్థాపనలా?

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ నల్ల సారిక

ధర్పల్లి, జనవరి 19 : రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులకు మళ్లీ ప్రస్తుత ఎమ్మెల్యే భూపతిరెడ్డి శంకుస్థాపనలు చేయడం ఏమిటని ఎంపీపీ నల్ల సారికా హన్మంత్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎంపీపీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గత ఎమ్మెల్యే కన్నా ఎక్కువ అభివృద్ధి చేసి చూపిస్తే, నూతనంగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తే ప్రజాప్రతినిధులుగా తాము సైతం హర్షిస్తామని అన్నారు. నిరుపేద దళితులకు దళితబంధు, బీసీలకు బీసీబంధు మంజూరు చేయించాలని కోరారు. రాజకీయ లబ్ధి కోసం ప్రజలను పక్కదారి పట్టించేలా, చేసిన వాటికే మళ్లీ శంకుస్థాపనలు చేయడం సరికాదన్నారు. ఎమ్మెల్యేగా కొత్త పనులకు నిధులు మంజూరు చేయించి, మరింత అభివృద్ధి చేస్తేనే హర్షిస్తారని, లేదంటే ప్రజల నుంచి వ్యతిరేకత తప్పదన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు నల్ల హన్మంత్‌రెడ్డి, ఎంపీటీసీ శేఖర్‌గౌడ్, కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ మాజిద్, సతీశ్ పాల్గొన్నారు.

టీయూ లైబ్రరీకి పుస్తకాల వితరణ

ధర్పల్లి, జనవరి 19 : టీయూ ప్రధాన గ్రంథాలయం (విజ్ఞానసౌధ)కు దివంగత సిరివెన్నెల సీతారామశాస్త్రి సాహిత్య పుస్తకాలను ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), పుస్తకాల ప్రచురణ గౌరవ సంపాదకుడు డాక్టర్ తోటకూర ప్రసాద్ వితరణ చేశారు. వీటిని డీన్, ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ ఆచార్య త్రివేణి.. రిజిస్ట్రార్ యాదగిరికి శుక్రవారం అందజేశారు. పుస్తకాలను అందజేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆరతి, యూజీసీ డైరెక్టర్ ఆంజనేయులు, పీజీ అడ్మిషన్స్ డైరెక్టర్ కె.సంపత్‌కుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కె.రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కంఠేశ్వర్, జనవరి 19 : తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల/ఒకేషనల్ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రణ్‌వీర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మైనారిటీలకు 70 శాతం, ఇతరులకు 30 శాతం ప్రవేశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. కళాశాలలో ఒకేషనల్ వృత్తి విద్యా కోర్సులు మెడికల్ లేబొరేటరీ, ఎలక్ట్రికల్ టెక్నిషియన్స్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఫిబ్రవరి 6వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 7995057949 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

మైనార్టీ గురుకుల పాఠశాలలో..

ధర్పల్లి (డిచ్‌పల్లి), జనవరి 19 : డిచ్‌పల్లిలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల/కళాశాలలో 5వ తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ అర్సి ఇక్బాల్, ఉపాధ్యాయుడు రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. మైనార్టీలకు 60 సీట్లు, నాన్ మైనార్టీలకు 20 సీట్లకు అడ్మిషన్లు కల్పిస్తామని పేర్కొన్నారు. 6,7,8వ తరగతులకు బ్యాక్‌లాగ్ అడ్మిషన్లు జరుగుతున్నాయని, ఇంటర్ మొదటి సంవత్సరానికి ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో మైనార్టీలకు 60 సీట్లు, నాన్ మైనార్టీలకు 20 సీట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు.

బోధన్ పట్టణంలో..

శక్కర్‌నగర్, జనవరి 19:బోధన్ పట్టణంలోని తెలంగాణ మైనార్టీ బాలుర, బాలికల గురుకుల పాఠశాల, కళాశాలల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని ఆ కళాశాలల ప్రిన్సిపాల్లు హిదాయత్ అలీ, కె.పద్మజ వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు.

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ధర్పల్లి, జనవరి 19 : విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై వంశీకృష్ణారెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్‌పై శుక్రవారం అవగాహన కల్పించారు. కళాశాలలో గానీ లేదా ఎక్కడైనా మత్తు మందుల విక్రయాలు చేస్తే సమాచారం ఇవ్వాలని సూచించారు. మత్తుకు అలవాటుపడి భవిష్యత్తును నాశనం చేసుకున్న వారి ఘటనలను ఉదహరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రజీయొద్దీన్ అస్లాం, అధ్యాపకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సుంకిని పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీర్చాలి

కోటగిరి, జనవరి 19 : సుంకిని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీర్చాలని సర్పంచ్ మాధవ్‌రావు, ఎంపీటీసీ సాయిలు కోరారు. కోటగిరి మండల సర్వసభ్య సమావేశాన్ని వైస్ ఎంపీపీ గంగాధర్‌పటేల్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. పొతంగల్ మండలంలో ఇసుక ఉన్నా.. స్థానికులకు కాకుండా ఇతర మండలాలకు పోతున్నదని, స్థానికులకు అందడం లేదని సభ్యులు డిమాండ్ చేశారు. రోడ్లపై గుంతలు పడ్డాయని, మరమ్మతులు చేయించాలని ఆర్‌అండ్‌బీ ఏఈకి విన్నవించినా పట్టించుకోకపోవడంపై సభ్యులు మండిపడ్డారు. మిషన్ భగీరథ నీటి సరఫరా పంచాయతీలపై భారం అవుతున్నదని, సంబంధిత శాఖకు అప్పగించాలని పలు గ్రామాల సర్పంచులు విన్నవించారు. సమావేశంలో తహసీల్దార్లు ప్రభాకర్, రమేశ్, ఎంపీడీవో మనోహర్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నేడు న్యాయ సేవాసంస్థ ఆధ్వర్యంలో అవగాహన

జక్రాన్‌పల్లి, జనవరి 19 : మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో నేడు (శనివారం) ఉదయం 11 గంటలకు న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కల్పించనున్నట్లు ఎస్సై తిరుపతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జడ్జి, కలెక్టర్, సీపీ ముఖ్యఅతిథులుగా హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. మండల కేంద్రంతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

సీఈఐఆర్ ద్వారా 30 సెల్‌ఫోన్ల గుర్తింపు

వినాయక్‌నగర్, జనవరి 19 : నగరంలోని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా 30 సెల్‌ఫోన్లను గుర్తించినట్లు ఎస్‌హెచ్‌వో విజయ్‌బాబు తెలిపారు. సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి, సెల్‌ఫోన్లను ట్రాక్ చేసి పట్టుకున్నట్లు తెలిపారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో బాధితులకు సెల్‌ఫోన్లను అందజేయగా.. వారు కృతజ్ఞతలు తెలిపారు.

308 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

వినాయక్ నగర్, జనవరి 19 : రేషన్‌షాపుల్లో పేద, మధ్యతరగతి కుటుంబాలకు అందజేసే పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా సివిల్ సప్లయిస్ బృందం శుక్రవారం పట్టుకున్నది. వారు తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 17న హైదరాబాద్ నుంచి మహారాష్ట్రలోని ధర్మాబాద్‌కు లారీలో అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని నగరంలోని కంఠేశ్వర్ బైపాస్ వద్ద డీటీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టుకున్నారు. లారీలో 308 క్వింటాళ్ల రేషన్‌బియ్యం ఉన్నట్లు గుర్తించారు. వాటిని సీజ్ చేసి, లారీతో పాటు డ్రైవర్, క్లీనర్‌ను నిజామాబాద్ రూరల్ పోలీసులకు అప్పగించినట్లు సౌత్ రూరల్ సీఐ వెంకటనారాయణ వెల్లడించారు.

నగరానికి శ్రీరామ పాదుకలు

- తలపై మోసిన అర్బన్ ఎమ్మెల్యే

పాదుకలను మోస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

వినాయకనగర్, జనవరి 19 : శ్రీరామ పాదుకలు మోయడం తన పూర్వజన్మ సుకృతమని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. ఈనెల 7న అయోధ్యలో రాములవారి పాదుకలకు పూజచేసి.. చిలుకూరి శివాలయ అర్చకుడు శ్రీరామదాసి సురేశ్ ఆతారామ్ మహరాజ్‌తోపాటు 22 మంది రామభక్తుల బృందం పాదయాత్ర చేపట్టారు. కొండగట్టు నుంచి నిజామాబాద్‌కు శుక్రవారం పాదయాత్ర చేరుకోగా.. వారికి వేదాంతి శ్రీనివాస్ శర్మ కలిసి ఎమ్మెల్యే స్వాగతం పలికారు. అనంతరం రాములోరి పాదుకలను తలపై మోశారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో క్రీడాపోటీలు ప్రారంభం

కంఠేశ్వర్/ వినాయక్‌నగర్, జనవరి 19 : నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఏబీవీపీ - ఇందూరు ఆధ్వర్యంలో నిర్వహించే యువజనోత్సవ క్రీడాపోటీలను అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ శుక్రవారం ప్రారంభించారు. స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతులను పురస్కరించుకొని మూడు రోజుల పాటు క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు ఇందూరు జిల్లా కన్వీనర్ దామ సునీల్ తెలిపారు.

బ్రిడ్జి నిర్మాణ పనుల పరిశీలన..

నగరంలోని బాబన్‌సాబ్ పహాడ్ పరిధిలో వెంగళ్‌రావ్‌నగర్ కాలనీకి వెళ్లే కెనాల్‌పై కోటి రూపాయలతో నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పరిశీలించారు. పనులను త్వరగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. స్థానికులు తమ సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి

బోధన్, జనవరి 19:అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బోధన్ పట్టణం ఆచన్‌పల్లిలోని ఆయేషా గార్డెన్‌లో నియోజవర్గంలోని పలువురు లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో బోధన్ మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మావతి, కమిషనర్ ఎండీ ఖమర్ అహ్మద్, ఎడపల్లి, రెంజల్, నవీపేట్ ఎంపీడీవోలు గోపాల కృష్ణ, శంకర్, సాజీద్ అలీ, తహసీల్దార్లు గంగాధర్, మోతీ సింగ్ తదితరులు ఉన్నారు. అనంతరం పీఆర్టీయూ క్యాలండర్‌ను ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, సంఘం నాయకులు ఆవిష్కరించారు.

గంజాయి విక్రయాలను అరికట్టాలి

ఎడపల్లి, జనవరి 19: ఎడపల్లి మండలం జాన్కంపేట్, ఠాణాకలాన్, కుర్నాపల్లి, మంగళ్‌పాడ్, అంబం, బ్రాహ్మణపల్లి, జైతాపూర్ గ్రామాల్లో ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి పర్యటించారు. జాన్కంపేట్‌లోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఠాణాకలాన్, కుర్నాపల్లి గ్రామాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం బోధన్ బస్ డిపోనకు చెందిన బస్సును ప్రారంభించారు. కుర్నాపల్లి గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. కుర్నాపల్లి, ఠాణాకలాన్ గ్రామాల్లో గంజాయి విక్రయాలు జోరుగా సాగుతుందన్న సమాచారం ఉందని, యువత పక్కదారి పడుతున్నారని అన్నారు. గంజాయి విక్రయాలను అరికట్టాలని బోధన్ ఎక్సైజ్ సీఐ రూప్‌సింగ్‌ను ఆదేశించారు.

హైదరాబాద్‌లోని హనుమాన్ దీక్షా పీఠాధిపతి దుర్గాప్రసాద్ స్వామీజీ ఆధ్వర్యంలో తిరుపతిలో వారం రోజుల పాటు కోటి హనుమాన్ చాలీసా పారాయణం ఈ నెల 14 నుంచి కొనసాగుతున్నది. ఇందులో జిల్లాలోని మల్లారం లింగేశ్వర గుట్ట ఆశ్రమ వ్యవస్థాపకులు పిట్ల కృష్ణ మహరాజ్ మూడు రోజుల పాటు పాల్గొని హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. అనంతరం ఈనెల 22న అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపనోత్సవానికి ఆయన బయల్దేరారు. - సారంగాపూర్, జనవరి 19

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-II, Dist.Nizamabad** agreed to accord Loan to **Boide Joseph** S/o. Boide Vijay Rao Alias Boidi Vijaya Rao, Aged 49 Yrs, Occ:Agriculture, R/o.H.No.8-10/1, Thorlikonda (V), Jakranpally (M) Nizamabad (Dist) (Borrower/ Property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

All that the RCC Roofed residential House bearing G.P.No.8-10/1 (Assessment No.1045) admeasuring total site area 33'-0" x 50'-0" = 1650 Sq.fts equal to 183.33 Sq.Yds or 153.28 Sq.Mtrs and RCC roofed Built up area 700.00 Sq.fts situated at Thorlikonda village of Jakranpally Mandal, Nizamabad District within the limits of Gram Panchayat Thorlikonda under the jurisdiction of Regn.Sub Dist Armoor and Regn.Dist. Nizamabad (Subject matter of the Regd.Gift (Settlement) Deed Doct No. 4948/2021 Dt.16.06.2021 (Regd.on 05.07.2021) SRO Armoor) **As bounded by: North:** House of Velpula Bhoomanna, **South:** G.P.Road, **East:** House of Golla Bavanna, **West:** G.P.Road

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409.

ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి.,
ఆర్మూర్ శాఖ, ఆర్మూర్, జి॥ నిజామాబాద్ (తెలంగాణ రాష్ట్రం)

వేలం ప్రకటన

ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి., ఆర్మూర్ శాఖ, ఆర్మూర్, నిజామాబాద్ జిల్లా వారికి తనఖా క్రింద ఉంచబడిన స్టిరాస్తిని సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్టు చట్టం 2002 క్రింద వేలం ద్వారా సెక్యూర్డ్ రుణం రూ॥ 11,26,581.80 (అక్షరాల రూపాయలు పదకొండు లక్షల ఇరవై ఆరు వేల ఐదు వందల ఎనభై ఒకటి మరియు ఎనభై పైసలు మాత్రమే) **మరియు తేదీ:01-11-2021** నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు తిరిగి రాబట్టుకొనుటకు ఆస్తి అమ్మకమునకు రాబడినది.

a) వేలం తేది & సమయం : 01-03-2024 & ఉదయం 11:00 గంటలకు.
b) వేలం జరుగు ప్రదేశం : ఇ. నెం. 1-94/5 ఐబిపి పెట్రోల్ బంక్, ఇస్రాప్‌పుర,గ్రామం పెర్కిట్,మండలం: ఆర్మూర్, నిజామాబాద్ జిల్లా.
c) రిజర్వ్ ప్రైస్ : రూ॥ 22,95,000/- (అక్షరాల రూపాయలు ఇరవై ఆరు లక్షల ఎనభై ఆరు వేలు మాత్రమే).
d) సెక్యూర్డ్ ఋణం మొత్తం : రూ॥ 11,26,581.80/-మరియు **తేది 01-11-2021** నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
e) ఋణగ్రహీత పేరు : **1.** శ్రీ షేక్ అవాయిజ్, తం॥ షేక్ షాపుద్దీన్. **2.** శ్రీ షేక్ పర్వీజ్, తం॥ షేక్ షాపోద్దీన్ **3.**శ్రీమతి జ్కోష్ అలియాస్ జ్కోష్ బేగం భా॥ షేక్ షాపోద్దీన్
f) తాకట్టుదారు పేరు : శ్రీమతి జ్కోష్ అలియాస్ జ్కోష్ బేగం భా॥ షేక్ షాపోద్దీన్

సరిహద్దులతో సహా ఆస్తి యొక్క వివరాలు:
నిజామాబాద్ జిల్లా, ఆర్మూర్ మండలం, పెర్కిట్ గ్రామం, ఇస్రాంపుర, ఐబిపి పెట్రోల్ బంక్ వెనుక గల **శ్రీ తస్లీమ్ అలియాస్ తస్లీమ్ బేగం, భా॥ షేక్ షరీఫొద్దీన్** గారి పేరున గల ఇ. నెం. 1-94/5, సర్వే నెం.423 లో గల స్థలం యొక్క మొత్తం విస్తీర్ణం 160.00 చదరపు గజములు (133.78 చదరపు మీటర్లు). ప్లింత్ ఏరియా 420 చదరపు అడుగులు.
సరిహద్దులు: తూర్పు: సయామ్ గారి ప్లాట్, **పడమర:** 18 ఫీట్ల వెడల్పు గల రోడ్డు. **ఉత్తరం:** 15 ఫీట్ల వెడల్పు గల రోడ్డు. **దక్షిణం:** సయూద బేగం గారి ఇల్లు

వేలం యొక్క నియమ నిబంధనలు:
i) పైన సూచించిన ఆస్తి ఏది, ఎక్కడ, ఎలా ఉన్నదో అదే పరిస్థితిలో వేలం వేయబడును.
ii) వేలంలో పాల్గొనుటకు ఆసక్తిగల బిడ్డర్లు వేలం వేయబడుతున్న